విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 02, ఏప్రిల్ 2023

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు బాటసారుల దాహార్తిని తీర్చడానికి మంచినీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందినీయమని ఉరవకొండ అర్బన్ సీఐ హరినాథ్ అన్నారు. ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు కిష్టప్ప మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా వేసవికాలంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. యూనియన్ నాయకులు వెంకటస్వామి, ఎర్రి స్వామి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి మహొత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు, బొమ్మనహాళ్ గ్రామాల్లో వెలసిన రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో శనివారం ఏకాదశి సందర్భంగా రుక్మిణి పాండురంగ స్వామి పల్లకి మహొత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రుక్మిణి పాండలంక స్వామికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, ఆకు పూజ, పుష్పలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు నుండి వందలాదిమంది భక్తులు హాజరై వారి మొక్కలు తీర్చుకున్నారు. సాయంత్రం రుక్మిణి పాండురంగ స్వామి పల్లకి మహొత్సవం పూల వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త హనుమంతు రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-ఉరవకొండ: మూడవ తేదీ నుంచి జరుగునున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం ఉరవకొండ తాహసిల్దార్ షాబుద్దీన్, మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప పరిశీలించారు. పట్టణంలో జరిగే పరీక్ష కేంద్రాలును వారు పరిశీలించి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కూడా కల్పించాలని సంబంధిత పాఠశాల సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ గురు ప్రసాద్, వివిధ పాఠశాలలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రానికి కూలర్ వితరణ

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయల చెరువులోని అంగన్ వాడీ కేంద్రం నెంబర్ 2 లో అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ శనివారం 10వేల రూపాయలు విలువ చేసే కూలర్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రంలో మండుటెండలకు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న చిన్నారులను చూసి వారి సౌకర్యం కోసం కూలర్ ను వితరణ చేసినట్లు ఆయన తెలిపారు. అంగన్ వాడి వర్కర్స్ పార్వతి, నాగమనెమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హెటిరో ల్యాబ్‌కి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం: హెటిరో ల్యాబ్ కంపెనీ జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఓటిపిఆర్ఐ లో బి ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్థులకు ప్రాంగణం నియామకాలు నిర్వహించగా 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ బి. దుర్గ ప్రసాద్ తెలిపారు. ఈ నియామకలకు మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొనగా రాత పరీక్ష, ఇంటర్వ్యూలో ప్రతిభవంతులను ఎంపిక చేశారు. ఫ్రెండ్స్ గోపీనాథ్, కోఆర్డినేటర్ ఎం మహేష్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

నూతన సాంకేతికతపై పట్టు సాధించాలి

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం: సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు తగ్గట్టుగా విద్యార్థులు నూతన సాంకేతికత పై పట్టు సాధించాలని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. రామనాథన్ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఇన్విక్ట్ -2323 అనే అంశంపై జాతీయ సింపోజియం సదస్సు నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ ఉజ్వల భవిత ఉందని అందుకు విద్యార్థులు వినూత్న ఆలోచన, పరిశోధనాత్మక అధ్యాయనం కీలక కానున్నది. కంప్లీట్ సీన్స్ చక్రవర్తి మాట్లాడుతూ. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, డేటా సైన్స్ , బ్లాక్ చైన్ లో విద్యార్థులు విభిన్న పరిశోధాత్మక పత్రాలతో సమాజ అభ్యున్నతకు తోడ్పాటు అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కన్వీనర్ దివ్య, నవీన్ పాల్గొన్నారు.

తిమ్మప్పస్వామిని దర్శించుకున్న ఎంపీపీ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం కరకముక్కల గ్రామంలో కొండమీద వెలిసిన తిమ్మప్ప స్వామి రథోత్సవంలో భాగంగా గ్రామంలో కొలువైన చెన్నకేశవ స్వామిని మరియు తిమ్మప్ప స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన కరణం పుష్పావతి భీమ్ రెడ్డి. అంతకు ముందు వైసిపి నాయకులు ఎంపీపీని పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి స్వాగతం పలకడం జరిగింది. వైసీపీ నాయకుడు కరణం భీమిరెడ్డి, కరకముక్కల సర్పంచ్ రామాంజినేయులు రెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున రాము రెడ్డి, జగదీష్, హంపయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మురుగునీటి సమస్యను పరిష్కరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో కాలనీల మహిళలతో కలిసి శనివారము మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలోని పజయనగర్, అంబేద్కర్ నగర్ లో అండర్ డ్రైనేజీ ఛాంబర్ గుంతలునిండి మురికి నీరు రోడ్డుపైకి వస్తూ దుర్వాసన వస్ వస్తూ ఉన్నదన్నారు. దీంతో చిన్న పిల్లలు, మహిళలు అనారోగ్యాల బారిన పడుతు న్నారన్నారు.గతంలో కూడా తమరి దృష్టికి తీసుకువచ్చిన మీరు స్పందించలేదన్నారు. ఇప్పుడైనా స్పందించి అండర్ డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్, దళిత మోర్చారు జిల్లా ఉపాధ్యక్షులు శివ, కంబగిరి కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులు పర్యవేక్షించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిచే శనివారం వైద్యారోగ్య శాఖ కార్యాలయ సమావేశ భవనంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ ఆరా తీశారు. అలాగే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో గర్భవతుల నమోదు, అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి అందించే టీకాల ప్రక్రియ ను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ టీకాల నమోదు కార్యక్రమంను ఆన్లైన్ చేయడంలో కూడా నిర్లక్ష్యం వహించ కూడదన్నారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీరబ్బాయి మాట్లాడుతూ ఫ్యామిలి పిజీషియన్ డాక్టర్ కార్యక్రమం క్షేత్రస్థా యిలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మరియు మహిళా ఆరోగ్య కార్యకర్తల చేత పక్కా ప్రణాళికతో నిర్వహి స్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమం లో డి సి హెచ్ ఎస్ డా.కృష్ణవేణి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.సుజాత,డా.చెన్న కేశవులు, డా.నారాయణ స్వామి, డా.అనుపమ జేమ్స్, డెమో భారతి, డిప్యూటీ డెమో త్యాగరాజు, సుబ్రహ్మణ్యం, వేణు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వం పై ప్రజలను చైతన్య పరచడానికి టిడిపి నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర కార్యక్రమం ఈనెల ఐదవ తేదీన ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం లోకి ప్రవేశించను ఉన్నందున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి నియోజకవర్గంలోని పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కామ్రేడ్ వి.కె. వెంకటరామిరెడ్డి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-యాడికి :మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో కామ్రేడ్ వి. కే వెంకటరామిరెడ్డి కుటుంబాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పరామర్శించారు.కామ్రేడ్ వి. కే వెంకటరామిరెడ్డి ఇటీవల మృతి చెందిన సంఘటన తెలిసిందే.శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వేములపాడు గ్రామానికి చేరుకొని కామ్రేడ్ వి. కే వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వి. కే విశ్వనాథ్ రెడ్డి కి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటరామిరెడ్డి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంపై ఆకర్షితుడై అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ లో క్రియాశీలకంగా పనిచేశారు.అదేవిదంగా యాడికి కాలువ నీటికోసం ఉద్యమాలు చేశారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణంలోనూ భూస్వామ్య పెత్తందారులకు అప్రజా స్వామిక పాలకులకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల్లో ముందు వరుసలో నిలిచారన్నారు.కామ్రేడ్ వికె వెంకటరామిరెడ్డి పాత తరం కమ్యూనిస్టు నాయకునిగా1940 నుండి ప్రజల కోసం కష్టజీవుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పేదల సమస్యల పరిష్కారం కోసం ,రైతాంగం కోసం చేసిన పోరాటాలు, సేవలు నేటి యువతకు ఆదర్శనీయం, ఆచరణీయమన్నారు.యాడికి మండలం వేములపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా, సింగిల్ విండో అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహించారు.ఆయన మృతి భారత కమ్యూనిస్టు పార్టీ కి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి,వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, పెద్దయ్య, మల్లికార్జున, జూటూరు బ్రదర్స్ మహమ్మద్ రఫీ, భాషీర్, రాజాక్, ఇస్మాయిల్, ఫిరోజ్, మహమ్మద్ రబ్బానీ, సర్దార్,సిపిఐ నాయకులు రాఘవ, ఎల్ అండ్ టీ రసూల్, బాలన్న, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గోడిసిలపల్లి గ్రామంలో అంజనేయ స్వామి దేవస్థానంలో రథోత్సవం ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ ఎం, వన్నురస్వామి, మండలం గ్రామ సచివాలయం కన్వీనర్ రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, సర్పంచ్లు మల్లికార్జున, పెద్దా అంజనేయ, ఎంపీటీసీ కల్యాం సురేష్, వైసిపి నాయకులు రాయదుర్గం యాదవ సంఘం అధ్యక్షుడు గొల్ల సురేష్, రామకృష్ణ, కృష్ణ రెడ్డి, వెంకట రెడ్డి, సింగాడి మంజు, వెంకటేశ్వర రెడ్డి,నల్ల బండ్ల వంద్రప్ప, రైటర్ గంగాధర, ఖాశింపిర,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన సమీక్ష సమావేశ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర- బుక్కరాయసముద్ర: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 26న చేపడుతున్న పరిశోధన సమీక్ష సమావేశ కేంద్రాన్ని శనివారం వీసి ఆచార్య జింక రంగా జనార్ధన్ పరిశీలించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశోధన సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తు న్నామని, గత సమీక్ష సమావేశంలో తీసుకున్న అభివృద్ధి అంశాలు మొదలైన వాటిపై కులంకుసంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య వి. సుమలత, ఆచార్య ఇ. కేశవ రెడ్డి, ఆచార్య కిరణ్మయి, భువన విజయ, పద్మ సువర్ణ, టి. నారాయణ రెడ్డి, విశాలి, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి, డా.శివకుమార్, రమణా రెడ్డి, డా చంద్ర మోహన్ రెడ్డి, విష్ణు వర్ధన్, డా. మమత, శైలా కుమారి, వివిధ విభాగాల అధ్యాపకులు, విభాగధిపతులు పాల్గొన్నారు.

లోకేష్ అంటే వైసీపీ నాయకులకు ఎందుకంత భయం

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: నారా లోకేష్ అంటే వైసీపీ నాయకులకు ఎందుకంత భయమని.. ఆయన పాదయాత్ర చేస్తుంటే.. ఎందుకిలా మతి తప్పి విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో సాగుతుండగా.. మరోసారి లోకేష్ రాప్తాడు నియోజకవర్గంలోకి రానున్నారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలం మీదుగా ధర్మవరంలోకి ప్రవేశించిన నారా లోకేష్ పాదయాత్ర ఆదివారం బత్తలపల్లి మండలం సంజీవపురం సమీపంలోని ముస్టూరు క్రాస్ వరకు సాగనుంది. ఆ రోజు రాత్రి లోకేష్ అక్కడే బస చేయనున్నారు. తిరిగి 3వ తేది సంజీవపురం, ఎర్రాయపల్లి తరువాత రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ పరిధిలోని మన్నీలకు చేరుకోనుంది. అక్కడి నుంచి కృష్ణంరెడ్డి పల్లి, ఇటుకలపల్లి, ఎస్కేయూనివర్శిటీ, ఆకుతోటపల్లి వరకు సాగనుంది. రాత్రి ఆకుతోటపల్లి వద్ద లోకేష్ బస చేయనున్నారు. ఈ మార్గంలో లోకేష్ కు భారీగా స్వాగతం పలికేందుకు వివిధ గ్రామాల ప్రజలు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత పరిశీలించారు. లోకేష్ భోజనం పాయింట్ నుంచి రాత్రి బస ప్రదేశం వరకు ఆయా ప్రాంతాల్లో సునీత పర్యటించారు. అక్కడే స్థానిక నాయకులతో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. కార్యకర్తలకు భోజనం, తాగునీటి వంటి వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎవరూ ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఇప్పటికే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో లోకేష్ పర్యటనకు భారీ స్పందన వచ్చిందన్నారు. జనం స్వచ్ఛందంగా వచ్చి యాత్రలో పాల్గొన్నారన్నారు. ఇది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎన్ని చేసినా లోకేష్ కు జనం నుంచి వస్తున్న స్పందనను ఆపలేరన్నారు...

వడదెబ్బ పై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాకెట్ల పి హెచ్ సి హెల్త్ ఎడ్యుకేటర్ యస్ఎండి షఫీ అన్నారు. శనివారం రాకెట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసవికాలంలో తగిలే వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు బాగా పెరుతుండడం వలన ఆరుబయట ఆడుకోవడం,ఎండలో తిరగడం వలన వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు.కావున విద్యార్థులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఎండలో బయటకు వెళ్ళవలసి వస్తే చెప్పులు ధరించి, టోపి గాని రుమాలు ధరించి లేదా గొడుగు తీసుకుని వెళ్లాలన్నారు.పలుచటి నూలు దుస్తులు ధరించాలని,నల్లటి దుస్తులు ధరించారాదని తెలిపారు.ఎవరైనా ఎక్కువ సమయం నేరుగా ఎండలో పనిచేస్తే వడదెబ్బ సోకే ప్రమాదం ఉందని తలనొప్పి,తలతిరగడం,అధిక జ్వరం నీరసం,నాలుక ఎండిపోవడం మగతగా ఉండడం,స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలనిగుర్తించి జాగ్రత్తలు పాటించాలని,ఎవరిలోనైనా వడ దెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే అతనికి నీడపాటున చేర్చి దుస్తులు వదులుగా చేసి విసన కర్రతో విస్తూ వీలైనంత త్వరగా ఆసుపత్రి కి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.ఉష్ణోగ్రత తగ్గే వరకు తడిగుడ్డతో వొళ్ళంతా తుడవాలని తెలిపారు.ఓఆర్యస్ ద్రావణం ,కొబ్బరి నీరు మజ్జిగ నీరు ఎక్కువగా తీసుకోవాలని, కూల్ డ్రింక్స్,మసాలా పదార్థాలు తీసుకోరాదని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నాగరాజు,సీఓ భగవాన్ దాస్,ఉపాధ్యాయులు గోపాల్,రజనీ కుమారి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

చందమూరులో నేరేడు చెట్లు అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని చందమూరు గ్రామంలో లింగారెడ్డి అనే రైతుకు చెందిన 50 నేరేడు చెట్లు శనివారం అగ్నికి ఆహుతయ్యాయి. బాధితుడి లింగారెడ్డి తెలిపిన వివరాల మేరకు తాను పొలంలో దాదాపు 350 నేరేడు చెట్లు సాగు చేయటం జరిగిందన్నారు. దాదాపు 11 సంవత్సరాల వయస్సు కలిగిన నేరేడు చెట్లు ప్రస్తుతం విపరీతమైన పూత దశలో ఉన్నాయన్నారు. అయితే శనివారం యువగళం పాదయాత్రకు వచ్చిన కొందరు యువకులు మద్యం సేవించి సిగరెట్లు, బీడీలు తాగి వెళ్లిపోయారు. ఈ క్రమంలో అక్కడ ఎండు గడ్డి లో మంట రగులుకుంటూ పెద్ద ఎత్తున మంటలు గాలికి ఎగిసి చెట్లకు పాకాయ్ అన్నారు. ఆ ప్రాంత సమీపాన గల చెట్లు దాదాపు 50 దాకా కాలి బుగ్గిపాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తాను హుటాహుటిన సంఘటన స్థలానికి వచ్చి చూడగా చెట్లు కాలిపోవడం జరిగిందన్నారు.ఈ విషయాన్ని ఫైర్ స్టేషన్ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందివ్వడం జరిగిందన్నారు. దీంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంట తీవ్రత తదుపరి చెట్లకు రాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘటన ఎవరి వల్ల జరిగిన కానీ అక్కడ పాదయాత్ర కోసం వచ్చిన యువకులు కార్యక్రమానికి హాజరైన మద్యం ప్రియులు వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆక్రమణలపై సమగ్ర సర్వే చేపట్టండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: నగరంలోని నడిమివంక ఆక్రమణలపై సమగ్ర సర్వే చేపట్టాలని అధికారులకు నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని నడిమివంక సర్వే నెంబర్ 125లో ఆక్రమణలపై కార్పొరేటర్ శ్రీనివాసులు ఇటీవల కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వసీం ఆక్రమనలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. దీంతో శనివారం టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వేయర్ తో కలిసి అత్యాధునిక రోవర్ సహాయంతో సర్వేను చేపట్టారు. మేయర్ వసీం సర్వే జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. నడిమి వంక ఆక్రమణల వల్ల ఇటీవల భారీగా వర్షపు నీరు నగరంలోని పలు కాలనీలకు ముంచెత్తిందని,భవిష్యత్తులో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నడిమి వంక ఆక్రమణలను పూర్తిగా తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసులు,అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు ఖాజా,సర్వేయర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గోడిసిలపల్లి గ్రామంలో శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు గ్రామ సర్పంచ్ రాళ్ల రామలక్ష్మి మరియు మండల గ్రామ సచివాలయం కన్వీనర్ రాళ్ల తిమ్మరెడ్డి సొంత నిధులతో (సహకారంతో) గ్రామము యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలకు అపూర్వ స్పందన ఆధారణ లభించింది. శనివారం ఉదయం జరిగిన కబడ్డి ముగింపు పోటీలలో ఫైనల్స్ మ్యాచ్ గొడిశిల పల్లి టీమ్, ఉద్దేహాల్ టీమ్ ఫైనల్స్ మ్యాచ్ పోటిలు ఉత్కఠభరితంగా జరిగాయి. ఉద్దేహల్ టీమ్ మీద గోడిసిలపల్లి టీమ్ ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించింది. ఈ ముగింపు క్రీడ పోటీలకు ముఖ్య అతిథిగా గ్రామ సచివాలయం కన్వీనర్ రాళ్ల తిమ్మరెడ్డి హాజరైయారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. రాయదుర్గం నియోజక వర్గాల పరిధిలోని చాలా గ్రామాలకు చెందిన జట్టులు ఈ క్రీడ పోటీలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. గ్రామానికీ చెందిన చాలామంది యువత క్రీడాభివృద్ధికి సహకరిస్తున్న పెద్ద మనస్సు ఉన్న వ్యక్తి రాళ్ల తిమ్మరెడ్డి మానవతావాది అని ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గెలుపొందిన జట్టులకు నగదు మరియు బహుమానం అందజేశారు. మొదటి ప్రైజ్ గోడిసిలపల్లి టీమ్ కు రూ.15,000, రెండవ ప్రైజ్ ఉద్దేహల్ టీమ్ కు రూ.10,000, మూడవ వ ప్రైజ్ రాంపురం టీమ్ కు రూ.5,000, నాల్గవ ప్రైజ్ గోడిసిలపల్లి టీమ్ కు రూ.2,500 బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, వైస్ సర్పంచ్ బోయ నారాయణ, వేంకట రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 02, ఏప్రిల్ 2023

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్ర పుట్టపర్తి: ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న పుట్టపర్తిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ యశ్వంత్ పేర్కొన్నారు. శనివారం డిఎస్పి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువగలం పాదయాత్రలో నారా లోకేష్ చేసిన ఆరోపణలకు ఎమ్మెల్యే దుద్దుకుంటే శ్రీధర్ రెడ్డి అభివృద్ధి పై చర్చకు సిద్ధమా సవాల విసరగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. ఇరువర్గలవారు సత్తెమ్మ గుడి దగ్గరకు చేరుకుని దాడికి దిగారు. ఈ దాడిలో ఇరువర్గాలు చెప్పులు టెంకాయలతో విసురుకోగా పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘటనలో ఎవరెవరు పాల్గొన్నారు వీడియోల ద్వారా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఘటనలో పోలీసు వాహనము అద్దాలు ధ్వంసం అయ్యాయని వారి పైన కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనలో పాల్గొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన ఈరు పార్టీలకు చెందిన ప్రతి ఒక్కరిని వీడియోలు ఆధారంగా గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాల పరంగా విమర్శలు చేసుకుంటే ఆమోదయ యోగ్యమైనవిగా ఉండాలని ప్రజలకు శాంతిబద్దలకు వివాదం కలిగించే వారిపై పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు బాలసుబ్రమణ్యం రెడ్డి, జయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ప్రశాంతతను దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే వ్యవహారం

30 యాక్ట్ అధికార పార్టీకి వర్తించదా ? ఇది పూర్తిగా పోలీసుల వైఫల్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి ప్రశాంతతను దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే వ్యవహారం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి టిడిపి పార్టీల మధ్య జరిగిన సంఘటన సత్యసాయి భక్తులు ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈరోజు జరిగిన సంఘటన అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలైంది అన్నారు. ఈ మాటల యుద్ధం సత్తెమ్మ గుడి దగ్గర ప్రమాణాల వరకు తీసుకొచ్చి ఇరు పార్టీలో పుట్టపర్తి ప్రశాంతను దెబ్బతీసే విధంగా చేశారన్నారు. గత నాలుగు ఐదు రోజుల కిందట లోకేష్ పాదయాత్రలో భాగంగా ఒడిసి పట్టణంలో నియోజకవర్గంలోని నియోజకవర్గంలోని అవకతవకులపై ఆయన మాట్లాడారన్నారు. లోకేష్ మొక్కలను సిపిఐ పార్టీ సమర్థిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుట శ్రీధర్ రెడ్డి లోకేష్ చేసిన వ్యాఖ్యలు రుజువు చేసుకునే పరిస్థితిలో ఉండాలే తప్ప సోషల్ మీడియాలో పెట్టి పుట్టపర్తి లో జరిగిన సంఘటనకు బాధ్యులయ్యారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి ఉంటే ఎమ్మెల్యే ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సంఘటనకు కారణమైన వాళ్ళు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, సిపిఐ నాయకులు గౌస్ లాజం తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో 29.10 కోట్ల నష్టం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి సమీపంలో వున్న సార్ నీం ఫ్యాక్టరీలో మార్చి 29వ తేది రాత్రి జరిగిన అగ్నిప్రమాదంపై ఆ ఫ్యాక్టరీ యజమాని రిషబ్ స్టేషన్లో ఫిర్యాదు చేసారని ఎస్ఐ మునీర్అహమ్మద్ శనివారం తెలిపారు. విద్యుత్ సర్క్యూట్లో ప్రమాదం జరిగిందని, స్పిన్నింగ్ మిషన్లతో పాటు మెరిటియల్ పూర్తిగా కాలిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీలో రూ. 29.10 కోట్లు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన వెంటనే క్లూస్ టీం, ల్యాబ్ టెస్టింగ్లతో పాటు సంబందిత అధికారులు ఫ్యాక్టరీని సందర్శించి అంచనా వేసారని ఆయన వివరించారు.

నియామకపత్రాలు అందజేత

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని ఉబిచర్ల, అల్లుగుండు సచివాలయ క్లస్టర్ లో నూతనంగా నియామకం అయిన వలింటర్లకి శనివారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ రమణా రెడ్డి, ఎంపిడివో శకుంతల, సర్పంచ్ సమివుళ్ళ, వైస్ఎంపీపీ నారాయణ స్వామి చేతులు మీదుగా నియామక పత్రాలును అందించారు. ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించరాదని, సేవా భావంతో పనిచేయాలని సూచించారు.

అన్నార్తులకు అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో శనివారం నాటికి 41వరోజు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటు చేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహకకార్యదర్శి సవితమ్మ. ఆమెతో పాటుగా గుట్టురూ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, త్రివేంద్రనాయుడు, బాబుల్ రెడ్డి, మారుతి, దాదు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ఘటనపై తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ శనివారం పుట్టపర్తి లో జరిగిన సంఘటనపై తీవ్రంగా ఖండించారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి మీద స్థానిక శాసనసభ్యులు దూద్దేకుంట శ్రీధర్ రెడ్డి వారి అనుచరులు అనుచితంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య యుతంగా లేదని, అభివృద్ధి మీద చర్చకు రావాలని పిలుపునిస్తే గూండాలతో దాడి చేస్తారా, ఇది ఎక్కడి న్యాయం తెలుగుదేశం పార్టీ శాంతి కాముకుల పార్టీ, అభివృద్ధికి నిదర్శనంగా ఉండే పార్టీ చర్చికి వచ్చి శాంతియుతంగా అభివృద్ధిని వివరించాల్సింది పోయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద, నాయకుల మీద వైసిపి నాయకులు దాడి చేయడం ప్రజాస్వామ్యతానికి గొడ్డ లి పెట్టని, పోలీసులు, వైసీపీ కార్యకర్తలను రక్షించడం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె తెలిపారు. ఆమెతోపాటుగా మాధవ నాయుడు, శ్రీధర్ స్వామి, వెంకటేశులు, ఆడదాకులపల్లి ప్రసాద్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర-లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షిలో మూడు పరీక్షా కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు సర్వసిద్ధం చేసినట్టు ఎంఈఓ నాగరాజు శనివారం తెలిపారు. ఈ మేరకు ఎంఆర్సీ కేంద్రం నందు 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ఉపాధ్యాయులతో సమీవేశం నిర్వహించారు. అనంతరం పరీక్షా కేంద్రాలను పరిశీలించి తగిన ఏర్పాట్లు సిద్ధం చేసారా లేదా అనే విషయాలపై ఆయన ఆరా తీసారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతు ఏపి గురుకుల పాఠశాలలో 286 మంది విద్యార్థులు, వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 275 మంది విద్యార్థులు, ఎన్ఎస్ఆర్ జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో 238 మంది విద్యార్థులు పరిక్షలు రాస్తున్నారని తెలిపారు.

యథావిధిగా రేషన్ సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రమైన అగలి లో ట్రక్ డ్రైవర్లు ఎండీయూ ఆపరేటర్లు శనివారం నుంచి సమ్మె నిర్వహిస్తుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విలేజ్ రెవెన్యూ అదికారిణి వరలక్ష్మి లాగిన్ లో ఆగలి 1262010 షాపులో ప్రజలకు నిత్యావసరకులైన బియ్యము, కందిపప్పు, చక్కెరను పంపిణీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతినెల 1వ తేదీన అన్ని రేషన్ షాపులలో కార్డుదారులకు బియ్యని పంపిణీ చేసేవారు. ఈసారి ఎండియు ఆపరేటర్లు సమ్మెబాట పట్టడంతో ఆగిపోయిన రేషన్ సరుకుల పంపిణీ ని విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల ద్వారా అన్ని షాపులలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ట్రక్కు డ్రైవర్లు సమ్మెను విరమించే వరకు వీఆర్వోలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్సుపెక్టర్ గుర్రన్న, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు నరసింహమూర్తి, వరలక్ష్మి, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

పరీక్షల కోసం ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-గోరంట్ల: ఏప్రిల్ 3 నుండి జరగనున్న టెన్త్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా పెనుకొండ డివై ఈవో రంగస్వామి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని పరీక్షలు నిర్వహించే సెంటర్లను పరిశీలించారు. సందర్భంగా విద్యార్థులకు గాలి, వెలుతురు, డెస్క్ లతోపాటు కేంద్రాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని మండల విద్యాధికారి గోపాల్ నాయక్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీన పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా గోరంట్ల మండలంలో మొత్తము 7 సెంటర్లకు గాను 1421 మంది విద్యార్థిని విద్యార్థులు రాయబోతున్నారన్నారు. ఈ సందర్భంగా పిల్లలు తగు జాగ్రత్తలతో పరీక్షలను సజావుగా రాసే విధంగా చూసుకోవాలని చెప్పి విద్యార్థులు మరియు ముఖ్యంగా ఈ యొక్క సెంటర్లకు వచ్చేటప్పుడు వారు ఉదయము టిఫిన్ చేసి రావాలని, తమ వెంట నీళ్ల బాటిళ్ళను కూడా తీసుకొని రావాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వారు జాగ్రత్తలతో రావాలన్నారు. . అలాగే సెంటర్ల యందు ఎక్కడ కూడా ఎలాంటి అవరోధాలు కలగకుండా చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత పాఠశాలలకు ఇన్విజిలేటర్ల విషయంలో ఎక్కడ ఎలాంటి డోకా లేకుండా అందరికీ కూడా సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఈ యొక్క పరీక్షల జరుగు సందర్భంలో ఆ యొక్క ఆవరణంలో ఎక్కడ కూడా ప్రింటర్స్ కానీ ఉంటే, గదిని సీజ్ చేయాలని, అలాగే ఆ యొక్క పరీక్ష సెంటర్ల నందు 144 సెక్షన్లు విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఆ ప్రాంతంలో మొబైల్ జోన్ రహిత ప్రాంతంగా ప్రకటిస్తున్నామన్నారు. దరిదాపులో ఎక్కడ కూడా జిరాక్స్ సెంటర్లు గానీ ప్రింటింగ్ సెంటర్లు గానీ అన్ని కూడా పరీక్షల సమయంలో మూసేయాలన్నారు. ఎవరు తెరవకుండా ఉండాలన్నారు. టెన్త్ పరీక్షలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో ఉన్న కేతిరెడ్డి వారి పల్లి గ్రామంలో నిర్మానుష ప్రదేశం లో కొంతమంది వ్యక్తులు కోడిపందాల స్థావరాలు ఏర్పాటు చేసుకొని వాటి కార్యకలాపాలు సాగిస్తున్నారు. వివరాలకు వెళ్తే తలుపుల మండలం పరిధిలోని కేతిరెడ్డి వారి పల్లి తండా నిర్మాణ ప్రదేశంలో భారీ ఎత్తున కోడి పందాల కార్యకలాపాలు సాగిస్తున్నారు. సమీప గ్రామస్తులు పోలీసులకు విషయం తెలపడంతో స్థానిక ఎస్సై మక్బూల్ బాషా తన సిబ్బందితో హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకోగా కొడి పందాల రాయుళ్లకు గ్రామ సమీపంలో 20 ద్విచక్ర వాహనాలు, ఆటో వదిలి వెళ్లిపోయారు. రెండు కోళ్ళు స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు వ్యక్తులు పై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మించాలి

నిర్వాసితులకు పునరావాసం, పరిహారం తక్షణం చెల్లించాలి

బిజేపీ నాయకులు రాజీనామా చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్రానికి జీవనాడైనా పోలవరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అనాలోచిత నిర్ణయాలను ఖండించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్లు తగ్గించి జాతీయ ప్రాజెక్టును పోలవరం మినీ ప్రాజెక్టుగా పరిమితం చెయ్యడాన్ని జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుదని తెలిపారు. పూర్తిస్థాయిలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరిగితే 7లక్షల ఎకరాలకు సాగునీరు, 960మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు.రాయల సీమ ప్రాజెక్టులైన గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టు నికర జలాలు కుడి ఎడమ కాలువల ద్వారా 534 గ్రామాలకు త్రాగునీరు ఇచ్చే అవకాశం ఉందన్నారు.కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హొదా కల్పించడమే కాకుండా 5వేల 3వందల కోట్ల రూపాయలు విడుదల చెయ్యడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు ఎత్తు పెంచడం వలన ఉమ్మడి జిల్లాలే కాకుండా కడప, కర్నూలు ప్రాంతాలు సాగు తాగు నీరు లేక ఎడారిగా మారే ప్రమాదముందని తెలిసినా రాష్ట్ర ముఖ్య మంత్రి తన పైనున్న కేసుల కారణంగా ప్రధాని వద్ద మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతున్నా నోరుండి మాట్లాడలేని బిజేపీ నాయకులు తక్షణం రాజీనామా చేయాలని హితువు పలికారు.ఈ నెల 14 నుండి 30 వరకు బిజేపి విధానాలకు వ్యతిరేకంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు తెలిపారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి పునరావాసం, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసాక్, కదిరప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు నల్ల జోదు పవన్,ఏఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మధు నాయక్,పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శి మనోహర్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ, ముబారక్, శీన తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు సంఘీభావం తెలపండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈనెల మూడవ తేదీ నుండి జరిగే ఉపాధి భరోసా కోసం నేతన్న దీక్షకు సంఘీభావం చేనేత కార్మికులు తెలపాలని చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి వెంకటనారాయణ అధ్యక్షులు వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహం వద్ద అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ దీక్షా కార్యక్రమానికి రాష్ట్ర చేనేత సంఘం ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, జాతీయ వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు కదిరి గేటు నేతన్న విగ్రహానికి పూలహార వేసి ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ ముందు ఆవరణములో దీక్ష శిబిరమును నిర్వహించడం జరుగుతుందన్నారు. చేనేత నాయకులు కేశవ, నాగరాజు, సురేష్, మల్లికార్జున, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ధనార్జనే ఎమ్మెల్యే ధ్యేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజా సంక్షేమం గాలికొదిలి ధనార్జనే ధ్యేయంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రస్తావిస్తున్నాడని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం టిడిపి కార్యాలయంలో పల్లె మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా పుట్టపర్తిలో యుద్ధ వాతావరణం చోటు చేసుకోవడం బాధాకర మన్నారు. సత్యసాయి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసిపి నాయకులు ప్రస్తావించారన్నారు. బిల్డర్ లతో ఎమ్మెల్యే డబ్బులు గుంజాడని దీంతో చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకున్నారన్నారు. లేఅవుట్ల లో డబ్బులు గుంజాడని, ఉద్యోగులపై దందా చేశాడని ఆరోపించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రహదారులకు నిధులు మంజూరు చేశామని, అవే రహదారులను ఇప్పుడు ప్రారంభిస్తూ తానే నిధులు మంజూరు చేయించాడటం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు తమ హయాంలోనే డి పీ ఆర్ తయారు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో జాతీయ రహదారులు వేస్తుంటే అవి కూడా తానే వేయిస్తున్నానని శ్రీధర్ రెడ్డి డబ్బా కొట్టు కొంటున్నాడన్నారు. ఈరోజు జరిగిన సంఘటనకు పోలీసుల వైఫల్యమే కారణమన్నారు. పోలీస్ 30 యాక్ట్ ప్రకారం ఇరువర్గాలను నిర్బంధించి ఉంటే ఈ సంఘటన జరిగేదే కాదన్నారు. ఈ విష సంస్కృతికి త్వరలోనే చమర గీతం పాడుతామని పల్లె హెచ్చరించారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు

విశాలాంధ్ర పుట్టపర్తి: నియోజకవర్గంలో అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్య ప్రచారంలో చేస్తున్నారని శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒడిసి మండలంలోని యువగలం పాదయాత్రలో భాగంగా బహిరంగ సభలో నారా లోకేష్ అసత్య ఆరోపణలు చేశాడన్నారు. పుట్టపర్తి అభివృద్ధి పైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చర్చకు సవాల్ విసిరారన్నారు. పట్టణంలోని సత్యమ్మ గుడి సర్కిల్లో చర్చకు వెళ్లగా నాపై తొడ కొట్టడం చేయడంతో ఘర్షణ జరిగిందన్నారు. చర్చ సానుకూల వాతావరణం లో జరగాలి తప్ప ఘర్షణలతో జరగరాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిలో భాగంగా పుట్టపర్తి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేశారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం పూర్తిగా వెనకబడిందని జిల్లా ఏర్పాటు జరిగితే వలసలు ఆపచ్చని యువకులకు ఉపాధి దొరుకుతుందన్నారు. జిల్లా ఏర్పాటు అయిన తర్వాత పల్లె రఘునాథ్ రెడ్డి ఎందుకు భూములు కొన్నారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర భాగంగా హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటితో నింపాలని కోరామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గానికి మూడు టీఎంసీల నీటి జీవో తెచ్చామన్నారు. నియోజకవర్గంలో 25వేల గృహాలకు 625 కోట్లు హెచ్చించి నిర్మిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికైనా పల్లె రఘునాథ్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఇంతటితో ఇలాంటి ఆరోపణలకు చేయకుండా ఉంటే మంచిదని లేనిపక్షంలో మేము కూడా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, ఆరు మండలాల కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేసేలా విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రజలకు న్యాయం చేసేలా ఉద్యోగం యొక్క విధులు నిర్వర్తించాలని తపాలా అధికారి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మార్కెట్ వీధిలోని ప్రధాన తపాలా కార్యాలయంలో కరణం నాగేశ్వరరావు పదవి విరమణ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు జిడిఎస్ నుండి పోస్ట్మాన్ తదితర మెయిల్ ఓవర్ సిఆర్ఓ గా పదోన్నతి పొంది, వృత్తిని దైవంగా భావిస్తూ పని చేస్తూ అందరి దగ్గర మంచి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. రాయలసీమ జిల్లాలకు ఆర్ఆర్ గా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై ఎన్నో సేవలను అందించడంతోపాటు పలు అవార్డులు రివార్డులు తీసుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం కరణం నాగేశ్వరరావును తపాలా అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. వేదాంతులు, సిబ్బంది, రిటైర్డ్ పోస్టల్ అధికారి జయరాం, సుబ్బాచారి ,గౌరీ శంకర్, పోస్టల్ సిబ్బంది బంధువులు, పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను కాపాడండి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: నారాలోకేశ్ యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మవరం చేరుకున్న సందర్భంగా చేనేత కార్మికులు యువనేత నారాలోకేశ్ను కలిసి వారి సాధకబాధలు తెలుపుకున్నారు. ఇందులో భాగంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ చేనేతరంగంపై వందలాది మంది కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాయని, గత 4సంవత్సరాలుగా చేనేతలకు వాడే పట్టు ముడిసరుకుల ధరలు పెరగడంతో జీవనాధారం కష్టమైందని, కరోనా సమయములో చేనేతరంగం అతలాకుతలం అయ్యిందని బాధను వ్యక్తం చేశారు. నేసినచీరకు గిట్టుబాటుధర లేకపోవడంతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. స్పందించిన నారాలోకేశ్ మాట్లాడుతూ నేటి రాష్ట్ర పాలన అసమర్థత నాయకుని పాలన కార్మికులకు శాపంగా మారిందని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. ముడిసరుకుపై సబ్సిడితో పాటు రుణాలు అందచేసి అండగా ఉంటామన్నారు. ఆదరణ పథకములో చేనేత కార్మికులకు 90శాతం సబ్సిడిపై పనిముట్లు అందజేస్తామన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు విసుగుచెందారని, రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే యువగళం పాదయాత్ర 57వ రోజును చేపట్టడం జరిగిందని నారాలోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం యువగళం పాదయాత్రను ఉదయం 11గంటల నుంచి రాత్రి వరకు కొనసాగింది. తొలుత ప్యాదిండి ఆంజనేయస్వామి దేవాలయములో ప్రత్యేక పూజలు కొనసాగించారు. ఇసుకపోస్తే రాలనంత జనం నారాలోకేశ్కు ఆహ్వానం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ధర్మవరం పట్టణము నుండి ఈ యాత్రకు విశేష స్పందన రావడం జరిగింది. పట్టణమంతా ఫ్లెక్సీలతో, పార్టీ జెండాలతో దద్దరిల్లింది. వేలాదిమంది నాయకులకు, కార్యకర్తలకు టిఫెన్, భోజనం ఏర్పాట్లు స్వచ్ఛందంగా నిర్వహించుకున్నారు. ఎండతీవ్రతను కూడా లెక్కచేయకుండా ప్రజలు పాల్గొనడం పట్ల స్థానిక టిడిపి శ్రేణులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. వికలాంగులు సైతం ఈ పాదయాత్రలో పాల్గొనడం, వారిని నారాలోకేశ్ పలకరించడము చూస్తుంటే వచ్చే ఎన్నికలలో టిడిపి విజయం ఖాయం అని తెలుస్తోంది. టెడ్కో ఇళ్లను నారాలోకేశ్ పరిశీలిస్తూ ఆ ఇళ్లకు కూడా వైసిపి పార్టీ రంగును పూయడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. కీలుగుర్రాలు, చెక్కభజనలు, విచిత్ర వేషధారణ లాంటి కార్యక్రమాలు విజయచిహ్నాంగా నిలిచాయి. రోడ్డుపొడవునా ట్రాక్టర్ ద్వారా పసుపునీళ్లను చల్లుకుంటూ శుభదాయకం తెలిపారు. బైకులతో, పార్టీ జెండాలతో ర్యాలీ స్వాగతాలు మిన్నంటాయి. డప్పువాయిద్యాలు, మేళతాళాలతో నారాలోకేశ్ ఆహ్వానం పలికారు. వైఎస్ఆర్ సర్కిల్ వద్ద టిడిపి శ్రేణులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమములో పరిటాల శ్రీరామ్తో పాటు పట్టణ, రూరల్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతాం

: నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో తెలుగుదేశం పార్టీ తప్పక నడిపిస్తుందని నారాలోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రలో శనివారం రాత్రి 57వ రోజులో భాగంగా ప్యాదిండి ఆంజనేయస్వామి పూజతో ప్రారంభమై పట్టణములోని ఎర్రగుంటలో పోతులనాగేపల్లి ప్రజలతో మాటామంతీ చేశారు. తదుపరి పార్థసారథినగర్ ద్వారా పాదయాత్ర తిరిగి కొనసాగి ఆర్టీసి బస్టాండ్ వద్ద బలిజ సామాజిక వర్గీయులతో సమావేశం అయ్యారు. తదుపరి మదీనామసీదులో ప్రార్థనలు నిర్వహించి ముస్లిం పెద్దలతో భేటీ అయ్యారు. అక్కడ ముస్లిం నాయకులు నారాలోకేశ్ను గజమాలతో సత్కరించారు. తదుపరి అంజుమన్ సర్కిల్లో స్వర్ణకారులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణకారులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండదండలుగా ఉంటూ అభివృద్ధిబాటకు కృషి చేస్తామని నారాలోకేశ్ తెలిపారు. తదుపరి కన్యకా పరమేశ్వరీ దేవాలయములో వాసవిమాతకు పూజలు నిర్వహించి ఆర్యవైశ్యులతో భేటీ అయ్యారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని తెలిపారు. తదుపరి పట్టణములోని సిఎస్బిగ్రాండ్ వద్ద విడిది కేంద్రములో నారాలోకేశ్తో పాటు స్థానిక టిడిపి నాయకులు బసచేశారు. అనంతరం నారాలోకేశ్ మాట్లాడుతూ నేడు ధర్మవరంలో జరిగిన ఈ యువగళం పాదయాత్ర మరువలేనిదని, ఈ పాదయాత్రను విజయవంతం చేసిన టిడిపి శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, మహిళలకు నారాలోకేశ్ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

ఆర్.ఓ.సి.నెం.1246/2020-ఏ1

పురపాలక సంఘ కార్యాలయము,
తేది : 01-04-2023,
ధర్మవరం.

బహిరంగవేలం ప్రకటన

ధర్మవరం పురపాలక సంఘ పరిధిలోని ప్రస్తుత కూరగాయల మార్కెట్ స్థానములో గుడ్విల్ పద్ధతిపై నిర్మించిన "కొత్తకూరగాయల మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్" బ్లాక్నెంబర్.05, షాపునెంబర్ 76 (గ్రౌండ్ఫ్లోర్), బ్లాక్ 01 నందు రూము నెంబర్ 11 (గ్రౌండ్ఫ్లోర్) లకు మరియు 04 స్టెప్స్ రూములకు అదే విధంగా కళాజ్యోతి సర్కిల్ నందలి సర్వేనెంబర్ 430 నందు గుడ్విల్ పద్ధతిపై నిర్మించదలచిన "నూతన షాపింగ్ కాంప్లెక్స్" నందలి షాపు నెంబర్ 15 (ఫస్ట్ఫ్లోర్) లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణము నందు తేది 10-04-2023 ఉదయం 11గంటలకు వేలం నిర్వహించబడును. ఇతర సమాచారం కొరకు కార్యాలయ పనివేళలలో రెవిన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

షరతులు :-
1. వేలము నందు పాల్గొనువారు డిపాజిట్ను మున్సిపల్ కమీషనర్, ధర్మవరం వారి పేరిటపై తెలిపిన మొత్తమునకు డిమాండ్ డ్రాఫ్టుతో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ వేలంకు కనీసం ఒకరోజు ముందు సమర్పించవలెను.
2. వేలము నందు పాల్గొను వారు ఇంటిపన్నులు, నీటికొళాయి పన్నులు బకాయి లేకుండా చెల్లించి ఉండవలెను.
3. వేలము నందు పాల్గొను వారు లీజు గెజిట్లోని షరతులకు బద్ధులై ఉండవలెను.
4. వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరుచుటకు కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు.

కమీషనర్, ధర్మవరం పురపాలక సంఘం